

జీవించేందుకే మనిషి తినాలి
సమాజ సంక్షేమానికి జీవించాలి
- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



## పాఠకులకు విజ్ఞప్తి

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ :

janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 7013030690



సంపుటి : 4 | సంచిక : 311 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 26-05-2025 | పేజీలు : 4


# కొత్తింట్లోకి సీఎం చంద్రబాబు

- కుప్పంలో వేడుకగా గృహ ప్రవేశం
- నియోజకవర్గ ప్రజలే ముఖ్య అతిథులు
- తొలి రోజు నూతన గృహంలోనే సీఎం బస

**కుప్పం, మే 25 (జనస్వరం) :** మూడున్నర దశాబ్దాలుగా తాను ప్రాతినిథ్యం వహిస్తున్న చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ ఇంటివారయ్యారు. శాంతిపురం మండలం శివపురంలో నూతనంగా ఇల్లు నిర్మించుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం తెల్లవారుజామున చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు, ఆయన తనయుడు లోకేశ్, బ్రాహ్మణి దంపతులు నూతన గృహప్రవేశం చేశారు. నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ ఆహ్వానం అందడంతో పెద్దఎత్తున ప్రజలు, టీడీపీ కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. చంద్రబాబు కుటుంబం రాత్రి ఆ ఇంట్లోనే బస చేసింది. ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఎమ్మెల్యేలు అమరనాథ రెడ్డి, ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, గురజాల జగన్మోహన్, మురళీమోహన్ తదితరులు సీఎం దంపతులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు పెద్దఎత్తున సీఎం దంపతుల్ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గృహ ప్రవేశ కార్యక్రమం పూర్తయ్యాక.. కడ (కుప్పం ఏరియా డెవల్‌పమెంట్ అథారిటీ), కుప్పం టీడీపీ సమన్వయ కమిటీ సమావేశాల్లో సీఎం పాల్గొన్నారు.

అందరినీ వరుసలో పంపుతూ.. :

గృహ ప్రవేశ అనంతరం ఇంటి గుమ్మం బయట చంద్రబాబును అక్కడున్నవారు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారంతా వరుసలో వస్తుండగా.. తండ్రికి ఎదురుగా మంత్రి లోకేశ్ ఉండి.. ఫొటోలు తీసుకునే వారు క్యూలో రావాలని, తీసుకున్న వారు వెంటనే వెళ్లిపోవాలని చెబుతూ వచ్చారు. చంద్రబాబుతో ఫొటోలు తీసుకున్న తర్వాత లోకేశ్ వద్దకు ఫొటోల కోసం వెళ్తే ఆయన సున్నితంగా తిరస్కరించారు. 'నాన్నతో తీసుకుంటే చాలు, నాతో తర్వాత తీసుకోవచ్చు' అని చెప్పారు. ఆ తర్వాత ఆయన అభిమానుల కోసం ప్రత్యేకంగా సెల్ఫీలు తీసుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు.



36 ఏళ్ల తర్వాత సొంతిల్లు :

నూతన గృహ ప్రవేశం సందర్భంగా నారా లోకేశ్, బ్రాహ్మణి సామాజిక మాధ్యమాల్లో ఫొటోలు, సమాచారాన్ని పంచుకున్నారు. '36 ఏళ్లుగా మా కుటుంబానికి అండగా నిలుస్తూ, ప్రతి అడుగులోనూ తోడుగా ఉన్న కుప్పం ప్రజల సమక్షంలో నేడు మా సొంతిటి గృహ ప్రవేశం జరిగింది. మీరు చూపించే ప్రేమ, ఆత్మీయతలు మరువలేని అనుభూతిగా మిగిలిపోతుంది. ఇది మా కుటుంబ పండుగ కాదు, మనందరి పండుగ. మీ ఆశీస్సులు ఎల్లప్పుడూ మాకు దీవెనగా నిలుస్తాయి. మీ అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు' అని లోకేశ్ పోస్ట్ పెట్టారు. 'కుప్పం గృహ ప్రవేశానికి నియోజకవర్గ నలుమూలల నుంచి ప్రజలు వచ్చి తమ సొంతింటి పండుగలా పాల్గొనడం చాలా సంతోషాన్నిచ్చింది. ఇంతమంది ఆత్మీయుల ఆశీర్వాదం అందుకోవడం నిజంగా అదృష్టం. వారి అభిమానానికి హృదయపూర్వక కృతజతలు తెలుపుతున్నాను' అని నారా బ్రాహ్మణి పోస్ట్ చేశారు.

## రూ.555 కోట్లతో గిరిజన ఆవాసాలకు రోడ్లు

- పీఎం జన్‌మన్ పథకంలో భాగంగా నిర్మాణం
- కుల గణనతో అన్ని వర్గాల సమగ్రాభివృద్ధి
- ఎన్డీయే సీఎంలు, ఉపముఖ్యమంత్రుల సదస్సులో
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



న్యూఢిల్లీ, మే 25 (జనస్వరం) : ఆపరేషన్ సిందూర్ ద్వారా భారతదేశ శక్తి సామర్థ్యాలను ప్రధాని మోదీ ప్రపంచానికి చాటిచెప్పారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొనియాడారు. ఆదివారం ఢిల్లీలో నిర్వహించిన ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డిప్యూటీ సీఎంల సదస్సులో ఆయన ప్రసంగించారు. 'కేంద్రం నిధులు సమకూరుస్తున్న పీఎం జన్‌మన్ కార్యక్రమం ద్వారా ఏపీలో రూ.555.61 కోట్ల నిధులతో ఏడు జిల్లాల్లోని 239 పీవీటీజీ ఆవాసాలకు 612.72 కి.మీ. మేర రహదారులు నిర్మిస్తున్నాం. దీనివల్ల సుమారు 50వేల మందికి రోడ్డు సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. ప్రతి ఒక్కరికీ, అన్ని ప్రాంతాలకూ అభివృద్ధి ఫలాలు అందాలనే ఉద్దేశంతో ప్రధాని చర్యలు తీసుకుంటున్నారు. ఆ స్ఫూర్తితోనే ఎన్డీఏ పాలిత రాష్ట్రాలు ముందుకు వెళ్తున్నాయి. ఏపీలో ఎస్సీ వర్గీకరణకు చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ 3నెలల పాటు రాష్ట్రంలో పర్యటించి రూపొందించిన నివేదిక ప్రకారం వర్గీకరణ చేపట్టాం. కుల గణన చేపట్టడం ద్వారా దేశంలో ఉన్న కులాల పరిస్థితులు, వారి జీవనం, వృత్తులు, స్థితిగతులు తెలుస్తాయి. వారి జీవనోపాధుల మెరుగుదలకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో, ఏ పథకాలు అమలు చేయాలో ప్రభుత్వానికి స్పష్టత వస్తుంది' అని పవన్ పేర్కొన్నారు.

## రేపటి నుంచే మహానాడు

- ఏర్పాట్లు దాదాపు కొలిక్కి.. వర్షంతో కొంత ఇబ్బంది
- ప్రతినిధుల నమోదుతో పసుపు పండగ ప్రారంభం
- చరిత్రాత్మక నిర్ణయాలకు వేదిక కానున్న కార్యక్రమం
- తొలి 2 రోజులు వివిధ అంశాలపై చర్చలు, తీర్మానాలు
- మంత్రి లోకేశ్ ప్రతిపాదించిన ఆరు సూత్రాలపై చర్చ
- కార్యకర్తలకు ప్రాధాన్యం కల్పించడంపై కీలక నిర్ణయం
- 29న మధ్యాహ్నం 5 లక్షల మందితో భారీ సభ
- 5 వేల మంది పోలీసులతో బందోబస్తు

**అమరావతి, మే 25 (జనస్వరం) :** రాయలసీమ జిల్లాల నడిబొడ్డున కడప వేదికగా తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహణకు సర్వం సిద్ధమైంది. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమం... కార్యకర్తలకు పెద్దపీట వేయడంతో పాటు పలు చరిత్రాత్మక నిర్ణయాలకు వేదికగా నిలవనుంది. తొలిరోజు 27న పార్టీ ప్రతినిధుల సభ, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్తు కార్యాచరణతో పాటు టీడీపీ మౌలిక సిద్ధాంతాలు, మంత్రి లోకేశ్ ప్రతిపాదించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియామవళిలో సవరణలపై ప్రధాన చర్చ జరగనుంది. అలాగే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. మంగళవారం ఉదయం 8.30 గంటలకు ప్రతినిధుల నమోదుతో పసుపు పండగ ప్రారంభమవుతుంది. అనంతరం ఫొటో ఎగ్జిబిషన్, రక్తదాన శిబిరాలు ప్రారంభించనున్నారు. ఉదయం 10.45 గంటలకు పార్టీ జాతీయ అధ్యక్షులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు వేదికపైకి చేరుకుంటారు. పార్టీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసి, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తారు. అనతరం 'మా తెలుగు తల్లికి' గీతాలాపనతో మహానాడు లాంఛనంగా ప్రారంభమవుతుంది. ఆ తర్వాత పార్టీ కోసం పనిచేసి మృతిచెందిన కార్యకర్తలు, నేతలకు సంతాపం తెలియజేస్తారు. తర్వాత ప్రధాన కార్యదర్శి నివేదిక సమర్పిస్తారు. 11.30 గంటలకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్వాగతోపన్యాసం చేస్తారు. కోశాధికారి పార్టీ జమాఖర్చుల నివేదిక సమర్పిస్తారు. 11.50 గంటలకు పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభోపన్యాసం చేస్తారు. అనంతరం టీడీపీ మౌలిక సిద్ధాంతాలపై చర్చించనున్నారు. స్వర్ణాంధ్ర సాధన, పార్టీ నిర్వహణ, మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ రూపొందించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియమావళిలో సవరణలపై ప్రధానంగా చర్చ జరుగుతుంది. మండల స్థాయిలో మూడు విడతలు ఒకే పదవి చేసిన వారిని అంతకన్నా పెద్ద పదవికి పంపాలన్న నిర్ణయంతో పాటు పలు కీలక అంశాలపై చర్చ జరగనుంది. భోజన విరామం తర్వాత ఆరు సూత్రాల్లో మొదటిదైన 'కార్యకర్తే అధినేత' , రెండోదైన 'యువగళం'లో అంశంపై చర్చ జరుగుతుంది. మై టీడీపీ యాప్‌తో పాటు కార్యకర్తల సంక్షేమం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపైనా చర్చిస్తారు.

**రెండోరోజు కార్యక్రమాలు... :**

రెండో రోజు బుధవారం ప్రతినిధుల సభతో పాటు పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 102వ జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘన నివాళి అర్పించనున్నారు. అనంతరం ఆరు సూత్రాల్లో మూడోదైన 'తెలుగుజాతి- విశ్వఖ్యాతి', నాలుగోదైన 'స్త్రీ శక్తి', ఐదో అంశం 'సామాజిక న్యాయం - పేదల ప్రగతి', చివరిదైన 'అన్నదాతకు అండ'గాపై చర్చించి, తీర్మానాలు చేస్తారు. సాయంత్రం 5.30కు పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక, ప్రమాణ స్వీకారం, అధ్యక్షుడి ప్రసంగం ఉంటాయి. మూడో రోజు మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు 5 లక్షలమందితో భారీ బహిరంగసభ నిర్వహిస్తారు.


**వర్షంతో పనులకు ఆటంకం :**

ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురవడంతో మహానాడు పనులకు అంతరాయం ఏర్పడింది. ప్రాంగణమంతా బురదమయంగా మారింది. వేదిక వద్దకు నీరు వచ్చింది. వర్షం ఆగిపోయిన వెంటనే పనులు చేపట్టాలని మంత్రి నిమ్మల ఆదేశించారు.

**భారీగా ఏర్పాట్లు :**

మహానాడు వేదిక దాదాపు పూర్తయింది. సువిశాల మైదానంలో తొలి రెండురోజులు ప్రతినిధుల సభ, చివరిరోజు బహిరంగ సభ, భోజనశాల, ముఖ్యమంత్రి సభ, ఆయన క్యాంపు కార్యాలయం ఇలా అన్నింటినీ సిద్ధం చేశారు. ప్రతినిధుల సభా వేదికపై దాదాపు 450 మంది కూర్చోనే విధంగా 164 అడుగుల వెడల్పున, 510 అడుగుల పొడవుతో నిర్మించారు. కింద 25వేల మంది కూర్చుని చర్చించేలా ఏర్పాట్లు చేశారు.

## జీవితం - వి"చిత్రం"




## ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 25 మే 2025,

తిథి : బహుళ చతుర్థశి (మ.12:15వ.కు)

నక్షత్రం : భరణి (ఉ.08:25వ.కు), కృత్తిక (27తా తె.05:34వ.కు)

బ్రహ్మ ముహూర్తం : తె.04:02ల తె.04:50

రాహుకాలం : ఉ.07:15ల ఉ.08:52,

యమగండం : ఉ.10:28ల మ.12:05,

వర్జ్యకాలం : రా.07:00ల రా.08:35

## ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 25 మే 2025,

ఫజర్ : తెల్లవారుజామున గం. 04:32

సూర్యోదయం : ఉదయం గం. 05:49

జొహార్ : మధ్యాహ్నం గం. 12:17

అసర్ : సాయంత్రం గం. 03:38

మఘ్రిబ్ : సాయంత్రం గం. 06:44

ఇష : రాత్రి గం. 08:03





జన స్వరం

విలేకరులు కావలెను

"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు

రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..

అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్
ఫోన్ నెం : 7013030690
మేనేజింగ్ డైరెక్టర్, జనస్వరం మీడియా

# అన్నకు ఐదు ప్రశ్నలు.. గ్యాప్ ఫిల్ చేసిన షర్మిల!



## ఎడిటోరియల్

వైసీపీ అధినేత, తన సోదరుడు జగన్‌ను ఉద్దేశించి కాంగ్రెస్ ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక మైన ఐదు ప్రశ్నలు సంధించారు. ఒకరకంగా చెప్పాలంటే.. ఇటీవల కాలంలో జగన్‌పై విమర్శలకు దూరంగా ఉన్న షర్మిల.. ఆ గ్యాప్‌ను తాజాగా భర్తీ చేసేశారు. తాజాగా జగన్‌పై షర్మిల నిప్పులు చెరుగుతూ పలు ప్రశ్నలు సంధించారు. ఏపీలో లిక్కర్ మాఫియా థ్రిల్లర్ సిరీస్‌ను తలపిస్తోందన్న ఆమె దీంతో వైసీపీకి భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. భయాలను అడ్రెస్ చేయడానికి, సెక్యూరిటీ కల్పించడానికి ఇప్పుడు జగన్ మాట్లాడుతున్నాడని వ్యాఖ్యానించారు. జగన్ ఒకప్పటి ముఖ్యమంత్రి అని, ఇలాంటి వ్యక్తి పోలీసుల మీద మాట్లాడిన తీరు బాధాకరమని వ్యాఖ్యానించారు. "వారి బట్టలు ఊడదీస్తాడట. తరిమి తరిమి కొడతాడట. విదేశాల్లో ఉన్నా పట్టుకుంటాడట" అని వ్యాఖ్యానించారు. సీఎంగా ఉన్న రోజుల్లో జగన్ పోలీసులను ఎలా వాడుకున్నారో అందరికీ తెలుసన్న షర్మిల.. ఆ వ్యవస్థను నాశనం చేసింది నువ్వు కాదా? అని నిలదీశారు. ఈ విషయాన్ని రఘురామ కృష్ణరాజుని అడిగినా, ముంబై నటి కాదంబరి జెత్వానీని అడిగిగా చెబుతారని అన్నారు. నాడు మీకోసం వాడుకొని ఇప్పుడు తక్కువ చేసి మాట్లాడటం కరెక్టేనా? అని నిలదీశారు. లిక్కర్‌లో అవినీతి జరిగిందని జగన్ మీద ఆరోపణలు ఉన్నాయన్న ఆమె.. వైఎస్ బిడ్డగా మీరు ఎందుకు దాక్కుంటున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీకి ఎందుకు వెళ్లడంలేదో మీరు ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని షర్మిల కోరారు.

లిక్కర్ కుంభకోణంపై విచారణ కోరండని నిలదీశారు. తప్పు లేకపోతే ఉరి తీయమని కోరాలని డిమాండ్ చేశారు. అలా అడకపోతే.. మీరు తప్పు చేశారని ఒప్పుకొన్నట్టేనన్నారు. మీరు అవినీతి చేశారని అర్థం అవుతుందన్నారు. మీ వైసీపీ హయంలో లిక్కర్ అమ్మకాల్లో డిజిటల్ పే మెంట్ ఎందుకు లేదో సమాధానం చెప్పండి.. అని ప్రశ్నించారు. వచ్చిన ఆదాయం ఎక్కడకు పోయిందో వెల్లడించాలని నిలదీశారు.



జమ్ము సాయి కల్యాణ్,
పొలిటికల్ అనలిస్టు,
మేనేజింగ్ డైరెక్టర్,
జనస్వరం మీడియా.

## ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

- బి.వి.రామ్ డిమాండ్
- ప్రభుత్వ కార్యాలయాల్లో జయంతి వేడుకలు నిర్వహించాలి
- తెలుగు శక్తి అధ్యక్షుడి పిలుపు



**పెందుర్తి, మే 25 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానాయకుడు ఎన్టీఆర్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తెలు గు శక్తి అధ్యక్షుడు బి.వి. రామ్ డిమాండ్ చేశారు. ఆదివారం పెందుర్తిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్టీఆర్ సాధారణ వ్యక్తి కాదని, అసాధారణమైన వ్యక్తిత్వం కలవారని కొనియాడారు. "ఎన్టీఆర్ ప్రతిఒక్క తెలుగు వ్యక్తికి ఆరాధ్యదైవం. పింగళి వెంకటరా మయ్య, అల్లూరి సీతారామరాజు లాంటి మహానుభావుడిగా ఎన్టీఆర్‌ను గుర్తించాలి. 1982లో తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఆయన పెట్టిన పోరాటం ఇప్పటికీ ప్రతి తెలుగువాడి హృదయంలో నిలిచిపోయింది. మద్రాసీ అని, ఇడ్లీ-సాంబార్ అని హేళన చేసిన వారికి తగిన జవాబు ఇచ్చిన నేత ఎన్టీఆర్," అని బి.వి.రామ్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని "తెలుగువారి ఆత్మగౌ రవ దినోత్సవంగా" ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జీవో విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎన్టీఆర్ జయంతిని అధికారికంగా జరుపాలని విజ్ఞప్తి చేశారు. ఇదే దిశగా ప్రభుత్వమే కాదు, అన్ని రాజకీయ పార్టీలూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**27న 'బొబ్బిలిపులి' ఆడియో విడుదల :**

ఈ సందర్భంగా బి.వి.రామ్ తన రాజకీయ జీవితం ఆధారంగా రూపొందించిన "బొబ్బిలిపులి" ఆడియోని మే 27వ తేదీ ఉదయం 9 గంటలకు విడుదల చేస్తామని ప్రకటించారు. అన్యాయం పై పోరాటానికి ఇది నిదర్శనమని తెలిపారు. "అన్యాయాన్ని సహించను, అక్రమాలను ఒప్పుకోను. న్యాయానికి నిలబడే ప్రతి వ్యక్తికి నా సంఘీభావం. వందమందితో నా మీద దాడి చేశారు, కానీ ఈ రోజు నేను ప్రజల కోసం పోరాడేందుకు సిద్ధంగా ఉన్నాను. బొబ్బిలిపులిగా ప్రజల తమ్ముడిగా, అన్నగా, ప్రతి ఇంటి పెద్ద కొడుకుగా ఎన్టీఆర్ సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను," అని బి.వి.రామ్ ఉద్వేగంతో వ్యాఖ్యానించారు.

## పవన్ కళ్యాణ్‌ను ఆపే దమ్ము ఈ భూమ్మీద ఎవరికీ లేదు

**పేర్ని నానికి బొబ్బేపల్లి సురేష్ కౌంటర్**



**సర్వేపల్లి, మే 25 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను, ఆయన వ్యూహాన్ని, సినిమాని ఎవరూ ఆపలేరంటూ పేర్ని నానిపై సర్వేపల్లి జనసేన సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. స్థానిక జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. "రేషన్ బియ్యం తినేసిన పందికొక్కులా మాట్లాడే పేర్ని నాని నోరు అదుపులో పెట్టుకో. మా బాస్ పవన్ కళ్యాణ్ ను విమర్శించేందుకు నీకు అర్హత లేదు. నీలాంటి జఫ్ఫాల దాడులకు భయపడే వ్యక్తి పవన్ కళ్యాణ్ కారు," అని సురేష్ మండిపడ్డారు. ముందు రవాణా, సమాచార శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కూడా వాహనాల రంగు చెప్పలేని స్థితిలో ఉన్నావని, సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్నప్పుడు "భీమ్లా నాయక్" సినిమా రిలీజ్‌ను అడ్డుకునే ప్రయత్నాలు చేసిన వైనాన్ని గుర్తు చేశారు. "సినిమా టికెట్ల ధరలు తగ్గించి, మండల రెవెన్యూ అధికారులను హాళ్ల దగ్గర కాపలా పెట్టిన నీ కోతి చేష్టలన్నీ ప్రజలు గమనించారు. సినిమా పరిశ్రమ మీద నీ ద్వేషం స్పష్టంగా కనిపిస్తోంది," అని విమర్శించారు. "పవన్ కళ్యాణ్ సినిమాల్లో సంపాదించిన డబ్బుతో ప్రజల సేవ చేస్తున్నారు. అలాంటి నాయకుడిని నువ్వు విమర్శించడమే అవమానం. 151 సీట్లతో అధికారంలో ఉన్న పార్టీని ఆదాః పాతాళానికి తొక్కేస్తానని చెప్పి మరి కేవలం 11 సీట్లకు పరిమితం చేసిన ఘనత పవన్ కళ్యాణ్ ది," అని సురేష్ అన్నారు.

జూన్ 12న 'హరిహర వీరమల్లు' రిలీజ్.. ముంజల డ్రామా చూస్తూ ఊరుకోం

జూన్ 12న విడుదలవుతున్న పవన్ కళ్యాణ్ "హరిహర వీరమల్లు" సినిమాని అడ్డుకునేందుకు ముళు కూర్చే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. "సినిమా హాళ్లు మూసేస్తామని ముంజలు బెదిరిస్తున్నా చూస్తూ ఊరుకోం. పవన్ కళ్యాణ్ సినిమా హాళ్లలో జరుగుతున్న దోపిడీని ఒక్కొక్కటిగా బయటపెడతారు," అని స్పష్టం చేశారు. కొత్త కూటమి ప్రభుత్వం సినిమా పరిశ్రమకు అండగా నిలుస్తుందని, డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కళ్యాణ్ నాయకత్వంలో సినీ రంగానికి అవసరమైన అన్ని మద్దతులు అందిస్తామని హామీ ఇచ్చారు. "పేర్ని నాని అండ్ దొంగల టీమ్‌కు కోసికారం పెట్టే సమయం ఆసన్నమైంది. మా బాస్ పవన్ కళ్యాణ్‌ని ఆపే దమ్ము ఈ దేశంలో ఎవరికీ లేదు. ఖబడ్దార్!" అంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి కాకి శివకుమార్, కార్యదర్శి సందూరి శ్రీహరి, మణి, అఖిల్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## 5 వేల మందితో భారీ బందోబస్తు : కడప ఎస్పీ



**పులివెందుల మే 25 (జనస్వరం) :** కడప వేదికగా జరిగే మహానాడుకు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ దాదాపు 5000 మంది పోలీసు సిబ్బంది, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సీసీ కెమెరాల పర్యవేక్షణ, డ్రోన్ కెమెరాల ద్వారా ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నెల 29 (మూడో రోజు) జరిగే బహిరంగ సభలో ఎటువంటి అల్లర్లు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

- ఏలూరు జిల్లా నుండి 8.30 లక్షల మంది రిజిస్టర్ కావాలి
- క్యూఆర్ కోడ్ లేదా వెబ్ సైట్ లింక్ ద్వారా ప్రతి ఒక్కరూ ద నమోదు కావాలి
- జిల్లా జాయింటు కలెక్టరు పి.ధాత్రిరెడ్డి



**ఏలూరు, మే 25 (జనస్వరం) :** జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ఏలూరు జిల్లా ప్రజలందరి భాగస్వామ్యం పెద్ద ఎత్తున కావాలని జిల్లా జాయింటు కలెక్టరు పి.ధాత్రి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక జాయింట్ కలెక్టర్ బంగ్లా నుంచి యోగా ఆంధ్ర కార్యక్రమ నిర్వహణపై సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 200 మంది మాస్టర్ ట్రైనీలకు శిక్షణ అందించారని, వీరు ప్రతి సచివాలయ పరిధిలో మరో 10 మంది ట్రైనీలకు శిక్షణ అందించే కార్యక్రమాన్ని చురుగ్గా చేపట్టాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. మండల స్థాయిలో 5,445 మంది యోగా ట్రైనీలను అందుబాటులో ఉంచాలన్నారు. గ్రామ, మండల, జిల్లాస్థాయిలో యోగాంధ్ర పోటీలను నిర్వహించాలన్నారు. గ్రామ, వార్డుస్థాయిలో ఈనెల 26 నుంచి 30వ తేదీ వరకు మండల స్థాయిలో జూన్ 2 నుంచి 7వ తేదీ వరకు, జిల్లా స్థాయిలో జూన్ 9 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించాలన్నారు. రంగవల్లుల పోటీలకు సంబంధించి ఐసిడిఎస్, విద్యార్థులకు విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆ విధంగా ఒక్కొక్క రంగంలో పోటీల నిర్వహణకు ఆయా శాఖల జిల్లా అధికారులను నియమించడం జరిగిందన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మరియు ఆయా శాఖల వారీగా ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు యోగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మిగిలిన మున్సిపాలిటీల్లో యోగా స్ట్రీట్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా యోగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అదే విధంగా యోగాంధ్ర ప్రాధాన్యతను తెలిపే విధంగా జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా పాల్గొనేందుకు ప్రతి ఒక్కరూ క్యూ ఆర్ కోడ్ లేదా వెబ్ ద్వారా ప్రతి ఒక్కరూ నమోదు కావాలని సూచించారు. జిల్లాలో సుమారు 8 లక్షలమందిని రిజిస్ట్రేషన్ చేయాలని లక్ష్యంగా తీసుకోవడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముమ్మరం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జూన్ 21న మీ సమీపాన ఉన్న గ్రామ, వార్డుల ప్రాంతాలలో ఏర్పాటు చేసిన యోగా కేంద్రాల వద్ద పాల్గొనవచ్చునని స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా ప్రజలు భాగస్వామ్యం పెద్ద ఎత్తున కావాలనే ధ్యేయంతో క్యూ ఆర్ కోడ్ లేదా వెబ్ సైట్ ద్వారా ప్రతి ఒక్కరూ నమోదు కావాలని జిల్లా జాయింట్ కలెక్టరు తెలిపారు. ఇంటర్నేషనల్ యోగలో పాల్గొనేందుకు లింకు ద్వారా నమోదు కావాలని సూచించారు. https://yogandhra.ap.gov.in/#/home/launchone ముందుగా పై లింక్ ఓపెన్ చేయాలని, తదుపరి స్క్రీన్‌లో కింద ఉన్న లాంచ్ క్లిక్ చేయాలని, తదుపరి స్క్రీన్‌లో పైన ఉన్న రిజిస్టర్ క్లిక్ చేయాలన్నారు. తదుపరి స్క్రీన్‌లో ఈ కింది వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని, చివరగా ఓటీపీతో కన్ఫర్మ్ చేయాలని వివరించారు. నమోదుకు మొబైల్ నెంబరు, ఆధార్ నెంబరు, పుట్టిన తేదీ, చిరునామాలను పొందుపరచాలని సూచించారు.

## కాల విడ్డురం

**రోహిణి కార్తె వేళ.. దరిచేరుతోన్న రుతుపవనాలు**



**శ్రీశైలం మే 25 (జనస్వరం) :** ఈ కాలానికి ఏమయింది..? ఆకాలంలో... కారుమబ్బులు కమ్మేస్తున్నాయి. వాతావరణంలో అనూహ్య మార్పులతో ఆకాశంలో మేఘావృతమవుతూ.. సాయంత్రం వేళ శక్తివంతమైన మెరుపులతో ఉరుములు పిక్కటిల్లేలా గర్జిస్తున్నాయి. మే 25 (ఆదివారం) న రోహిణి కార్తె మొదలవుతుంది. సాధారణంగా రోహిణి కార్తె అంటే.. రోళ్ళు పగిలేలా ఎర్రటి అగ్గిలాంటి ఎండలు కాయాల్సిన సమయం. కాని కాల విడ్డురమో..? ఏమో..? ఈ ఏడాది వాతావరణం అందుకు భిన్నంగా రోహిణి కార్తెలో రుతుపవనాలు ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రవేశించేందుకు దరిచేరుతున్నాయి. పక్షంరోజుల పాటుఉండే రోహిణి కార్తెలో సూర్యభగవానుడి ఉగ్రరూపంతోమండే ఎండ తీవ్రతకు జనజీవనం ఉక్కిరిబిక్కిరి కావాల్సిన సమయమిది. అడుగు బయట పెట్టాలంటే.. అగ్నిగుండం లాంటి ఎండలకు సతమతం కావాల్సిన రోజులు ఇవి. అయితే వరుణుడి తొందరపాటుకు వర్ష ఋతువు ముందస్తు రాకతో ఉభయ రాష్ట్రాలలో వర్షాలు కురుస్తుండడం ఆశ్చర్యాన్ని కలిగించే విషయం. ఏదేమైనా ఈ ఏడాది ఎండాకాలంలోనూ కొద్దిరోజులుగా అల్పపీడన ద్రోణులు తీవ్ర ప్రభావం చూపుతుండటంతో వివిధ రకాల తుఫాన్లతో వర్షాలు విస్తృతంగా కురుస్తుండటం గమనార్హం. ఆకాల వర్షాలతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి జలాశయాలకు వరదనీరు చేరుతుంది. రోహిణి కార్తెలో వాతావరణం ఎలా ఉండబోతున్నది భిన్న పరిస్తుతులే చెప్పాలి. కాల విడ్డురమంటే.. ఇదేనేమో మరి.

## ఓబిలి హరిజనవాడలో జనసేన నాయకుడు యల్లటూరు శ్రీనివాస రాజు పర్యటన



**ఓబిలి, మే 25 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** ఉమ్మడి కడప జిల్లాలోని రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబిలి గ్రామ హరిజనవాడను ఆదివారం రోజున జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు సందర్శించారు. గ్రామస్థుల, జనసైనికుల ఆహ్వానానికి స్పందించిన ఆయన, ముందుగా గ్రామంలోని శ్రీ గంగమ్మ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మహిళలు, వృద్ధులు, గ్రామస్తులతో ఆప్యాయంగా మమేకమవుతూ వారి జీవన పరిస్థితులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు పూలతో స్వాగతం పలికి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.వి. ప్రసాద్‌తో పాటు, స్థానిక గ్రామస్తులు తిప్పన రమేష్ బాబు, తిప్పన నరసింహులు, హరిప్రసాద్, సుబ్బరాయుడు, బొడ్డు వేములయ్య, బొడ్డు పెంచలయ్య, కాలవ హరికృష్ణ, సునీల్, రాజా, శశిధర్, హరినాథ్, సతీషు, సిద్దవరం రవి, తిప్పన గణేష్, తిప్పన రామచంద్రయ్య పాల్గొన్నారు. అలాగే, మాజీ జెడ్పిటీసీ సభ్యుడు యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, విశ్రాంత పోలీస్ అధికారులు కడిమెళ్ళ శ్రీనివాసరాజు, పూల లక్ష్మీ నరసయ్య, వినోద్ వర్మ, విశ్వనాథ్, నారదాసు రామచంద్ర, పత్తి నారాయణ తదితరులు ఈ సందర్శనలో పాల్గొన్నారు. గ్రామస్తులు ప్రజా నాయకుడిగా శ్రీనివాస రాజును సమర్థిస్తూ, జనసేన పట్ల తమ మద్దతు కొనసాగిస్తామని ప్రకటించారు.

## ఎన్టీఆర్ ఆశయాలకు దూరమవుతున్న టీడీపీ

**మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి**



**పులివెందుల, మే 25 (జనస్వరం) :** తెలుగుదేశం పార్టీ రోజు రోజుకూ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలకు, ఆదర్శాలకు దూరమవుతూ వస్తోందని రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలుగు భాష కోసం, తెలుగు జాతికోసం, తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం ఆనాడు స్వర్గీయ ఎన్టీఆర్ రాజకీయ పార్టీని స్థాపించారన్నారు. పార్టీ పేరును కూడా తెలుగు దేశం అని పెట్టారని తెలిపారు. దురదృష్టవశాత్తూ చంద్రబాబు పాలనలో పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమం లేదని, తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ గత వైసీపీ ప్రభుత్వం జీఓ 85 జారీ చేసిందని, తాము అధికారంలోకి వస్తే జీఓ 85ను రద్దు చేసి పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరిస్తామని చంద్రబాబు చెప్పారన్నారు. అధికారంలోకి వచ్చి 11 నెలలు దాటినా ఆ జీఓ 85ను రద్దు చేయలేదని మరింత పకడ్బందీగా అమలు చేస్తున్నారన్నారు. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్నాటక, ఒరిస్సాలలో తెలుగు మాధ్యమం పాఠశాలలు ఉన్నాయని, మన రాష్ట్రంలో లేకపోవడం సిగ్గు చేటన్నారు. వైద్య విద్యలో క్యాపిటేషన్ ఫీజ్ ఉండకూడదని, ప్రతిభకు పట్టం కట్టాలని ఎన్టీఆర్ చెప్పారన్నారు. అందుకు పూర్తి విరుద్ధంగా చంద్రబాబు పాలన సాగుతోందని విమర్శించారు. పులివెందుల, పెనుగొండ, మదనపల్లి, ఆదోని, మార్కాపురం పార్వతీపురం, అమలాపురం, బాపట్ల, నర్సీపట్నం తదితర ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేట్ పరం చేయాలని చంద్ర బాబు ప్రభుత్వం నిర్ణయించడం గర్హనీయమన్నారు. దీనివలన పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరం అవుతారని, ప్రతిభకు పాడె కట్టడమే అవుతుందన్నారు. తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీ నీవా, సాగునీటి ప్రాజెక్టులు యన్టీఆర్ మానస పుత్రికలు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు సాగునీటి రంగానికి 15 శాతం నిధులు కేటాయించి, ఖర్చు చేసి సింహ బాగం పూర్తిచేశాయని, వైసీపీ, టీడీపీ ప్రభుత్వాలు సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కేవలం 3.5 శాతం నిధులు మాత్రమే కేటాయించినట్లు తెలిపారు. ఎన్టీఆర్ పట్ల టీడీపీ నాయకులకు గౌరవం ఉంటే ఈ కింద పేర్కొన్న అంశాలను అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. జీఓ 85ను రద్దు చేసి పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరించాలని, లేదా పార్టీ పేరును ఇంగ్లీష్ దేశంగా మార్చాలని, వైద్య విద్యను ప్రైవేట్ పరం చేయవద్దని, సాగునీటి రంగానికి బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయించి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ కృష్ణ, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, చక్రాయపేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగ రాజు, రమణ, వినయ్, వేమయ్య, వేమా రాజా, బద్రి, సాయి, రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలక్షేత్రంలో భారీగా ట్రాఫిక్ జామ్



**శ్రీశైలం, మే 25 (జనస్వరం) :** శ్రీశైలమహాక్షేత్రానికి భక్తులు భారీగావాహనాలలో తరలిరావడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది ఇందులో భాగంగా తెలుగు రాష్టల నుండి మాత్రమే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర నుండి భక్తులు క్షేత్రానికి పోటెత్తారు వేసవి సెలవుల కారణంగా ఇటు ప్రకాశం జిల్లా దోర్నాల నుండి, అటు తెలంగాణ రాష్ట్రం మున్ననూరు నుండి శ్రీశైలం వచ్చే వందలాది వాహనాల ద్వారా శ్రీశైలం ముఖద్వారం నుండి శ్రీశైలం టోల్ గేట్ వరకు పూర్తిగా ట్రాఫిక్ స్తంభించడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శ్రీశైలం ముఖద్వారం నుండి శ్రీశైలం వరకు వాహనాలు నిలిచిపోయాయి. శ్రీ భ్రమరంభ మల్లికార్జున స్వామివార్ల దర్శనానికి భక్తుల తాకిడి అధికమవ్వడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.

# ఘనంగా తిరంగా ర్యాలీ




**తిరుపతి, మే 25 (జనస్వరం) :** స్థానిక బాలాజీ కాలనీలోని జ్యోతి రావు పూలే విగ్రహం నుంచి నాలుగు కాళ్ల మండపం వరకు వైభవంగా దేశ భక్తి ఉట్టి పడినట్లు ఉత్సాహంగా ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం, తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తిరుపతి శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు ముందుగా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి, జెండా ఊపి తిరంగా ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ భారత దేశంలో ఉన్న యువత వారి గుండెనిండా దేశభక్తి నింపుకోవాలన్నారు. దేశ సైనికులు, ప్రధాని మోదీల వల్లే ఆపరేషన్ సింధూర్ సక్సెస్ అయ్యిందని చెప్పారు. ఉగ్రమూకలను, శత్రు దేశ ఆగడాలను అరికట్టడంలో సమైక్య ఆలోచనలతో మోదీ తీసుకున్న నిర్ణయాలకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు మద్దతుగా నిలిచారని తెలిపారు. పహల్గాంలో 26 మందిని ఉగ్రవాదులు కాల్చి చంపడంతో దేశమంతా ఒక్కటైందని చెప్పారు. పహల్గాం మృతుల్లో ఇద్దరు మన రాష్ట్రానికి చెందిన వారు ఉండగా రాష్ట్ర ప్రభుత్వం, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు నివాళులు అర్పించి బాధిత కుటుంబాలను ఓదార్చారని ఆయన చెప్పారు. పాక్‌తో యుద్ధంలో అమరుడైన శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన మురళీ నాయక్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు పవన్ కళ్యాణ్‌లు నివాళులర్పించి ఆర్థిక సాయం అందించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఉగ్రవాదులను పూర్తిగా ఏరి వేసేంతవరకు ప్రధాని మోదీ తీసుకునే నిర్ణయాలకు దేశ ప్రజలంతా మద్దతుగా నిలవాలని కోరారు. కాగా రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల మాట్లాడుతూ పహల్గాం దాడిలో ఉగ్రమూకలు మన ఆడబిడ్డల సింధూరాన్ని చెరిపేశాయన్నారు. ఉగ్ర దాడిలో చనిపోయిన వారికి ప్రగాఢ నివాళి అర్పిస్తూ తిరంగా ర్యాలీ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఆపరేషన్ సింధూర్ తో ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడమే కాకుండా వారిని హతమార్చి గట్టిగా ప్రధాని మోదీ శత్రు దేశానికి గుణపాఠం నేర్పారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా శత్రుదేశ మైన పాకిస్తాన్ బుద్ధిగా నడుచుకోవాలని లేదంటే భారతీయుల ఉగ్రరూపం చవి చూడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. భారతీయులం శాంతి కాముకులమే గాని పిరికి వాళ్ళం కామనీ చెప్పారు. ముఖ్యంగా యువత మేలుకొని మంచి సైంటిస్టులుగా మన దేశానికి మరింత పటిష్టమైన, దృఢమైన ఆయుధ సంపదను సమకూర్చాలని కోరారు. అలాగే యాదవ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, ఎన్టీఆర్ సర్కిల్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ర్యాలీ నాలుగు కాళ్ల మండపం దగ్గర ముగిసింది. ఈ కార్యక్రమంలో రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ మొగ్రిమేకల దేవరాజులు, సేవా కుటుంబం సభ్యులు సూరా శ్రీదేవి, సరళ, కార్గిల్ యుద్ధ వీరులు మాజీ సైనికులు ఎ.పి నాయుడు, అమర రాజ ప్రతినిధి చంద్ర బాబు, గుర్రప్ప, మార్పు సేవాసంస్థ దళవాయి గుర్రప్ప, ఉపాధ్యాయులు సాంబి రెడ్డి, బాలాజీ, డాక్టర్ రాజ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కౌలు రైతులకు ఉచితంగా బ్యాటరీ స్ప్రేయర్లు అందజేత

**అమరవల్లి గ్రామంలో శివారెడ్డి సేవా కార్యక్రమం**




**పిఠాపురం, మే 25 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** నియోజకవర్గంలోని కొత్తపల్లి మండలానికి చెందిన అమరవల్లి గ్రామంలో ఆదివారం రోజు రైతు సంక్షేమం కోసం ఓ అనూహ్యమైన సంఘటన చోటుచేసుకుంది. గ్రామంలో జీవనం సాగిస్తున్న చిన్న, సన్నకారు కౌలు రైతులు నరాల చిన్న అప్పారావు, చెలపాకల ధనయ్యలు కొంతకాలంగా వ్యవసాయానికి అవసరమైన స్ప్రేయర్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయం తెలుసుకున్న గ్రామ జనసేన అధ్యక్షుడు శివారెడ్డి తన సొంత నిధులతో బ్యాటరీ స్ప్రేయర్లు వారికి ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ "రైతు బాగుంటేనే రాష్ట్రం సస్యశ్యామలం అవుతుంది. రైతుల సంక్షేమమే మా కూటమి ప్రభుత్వ ప్రథమ లక్ష్యం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు కృషి చేస్తున్నాం," అని పేర్కొన్నారు. ఇంకా, కాకినాడ పార్లమెంట్ సభ్యులు టీ టైమ్ ఉదయ్ శ్రీనివాస్, పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ ఎప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటారని, అవసరమైన సహాయం చేసేందుకు సిద్ధంగా ఉంటారని శివారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామస్తులు శివారెడ్డి చేసిన ఈ సహాయాన్ని ప్రశంసిస్తూ, ఆయన సేవా మనోభావాన్ని సంతోషంతో స్వాగతించారు.

## శ్రీశైలక్షేత్రానికి.. భక్తులతాకిడి..

- ఆలయ మాడవీధుల్లో భక్తుల సందడి..
- తెలుగు రాష్ట్రాల నుండియేగాక పొరుగు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం



**శ్రీశైలం, మే 25 (జనస్వరం) :** శ్రీశైల మహాక్షేత్రం భక్తులతో పోటెత్తింది. వేసవి సెలవులు ఉండటంతో ఆదివారం వేకువ జామునుండే ఆలయమాడవిధుల్లో సందడి వాతావరణం నెలకొంది. శ్రీశైల క్షేత్రానికి తెలుగురాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర నుండి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో క్షేత్రపురవిధులు నిండిపోయాయి. భక్తులరద్దీ దృష్ట్యా ఆలయ అధికారులు తెల్లవారుజామున 3 గంటలకే ఆలయ ద్వారాలు తెరచి మంగళ వాయిద్యాలు, సుప్రభాతసేవ, ప్రాతఃకాలపూజ, మహామంగళ హారతి సేవలు ముగిశాక నాలుగు గంటల నుండి స్వామి వార్ల దర్శనాలకు భక్తులకు వీలు కల్పించారు. వేకువజామునే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలుఆచరించి స్వామి వార్ల దర్శనాలకు బారులు తీరారు. రద్దీ అధికంగా ఉండడంతో ఉచిత, శీఘ్ర,అతిశీఘ్ర దర్శన క్యూలైన్లు, క్యూకాంప్లెక్, ఆర్జిత సేవాక్యూలైన్లు వేకువజాము నుంచే భక్తులతో నిండిపోయాయి. భక్తుల తాకిడి దృష్ట్యా స్వామిఅమ్మవార్ల దర్శనాలు, ఆర్జిత సేవల్లోఎలాంటి ఇబ్బదులు కలుగకుండా ఆలయ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఉభయదేవాలయాల నిర్వహణలో ఆయావిభాగాల అధికారులు, సిబ్బంది ప్రత్యేక విధులు నిర్వహించారు. అధిక సమయం పాటు క్యూలైన్లు, క్యూ కాంప్లెక్స్‌లలో వేచిఉన్న భక్తులకు దేవస్థానం సిబ్బంది, శివసేవకులు అల్పాహారం, తాగునీరు పంపిణీ చేశారు. స్వామిఅమ్మవార్ల దర్శనానికి మూడునుండి నాలుగు గంటలకు పైగా సమయం పట్టిందని భక్తులు పేర్కొన్నారు. స్వామి అమ్మవార్ల దర్శనాంతరం భక్తులు స్వామి అమ్మవార్ల దేవస్థానం అన్నదాన భవనంలో మహాప్రసాదాన్ని స్వీకరించి, స్వామివార్ల లడ్డుప్రసాదా ల విక్రయ కేంద్రాల వద్ద భక్తులు బారులు తీరారు. స్వామివార్లను సుమారు 50 వేలకు పైగా భక్తులు దర్శించుకున్నట్లు అధికారుల అంచన.

## గ్రంధాలయాలు విజ్ఞాన దీపికలు

**విద్యార్థులకు కలాం జీవితం గురించి అవగాహన**






**పెదపాడు, మే 25 (జనస్వరం) :** పెదపాడు శాఖా గ్రంథాలయంలో ఉచిత వేసవి విజ్ఞాన శిబిరం శనివారం ఉదయంతో ఆకర్షణీయంగా కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ వి.సత్యనారాయణ "ఏపీజే అబ్దుల్ కలాం" జీవిత విశేషాలను విపులంగా వివరిస్తూ, ఆయన జీవిత పంథాను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అబ్దుల్ కలాం పూర్తి పేరు అవుల్ పకీర్ జైనులాబ్దీన్ అబ్దుల్ కలాం, 1931 అక్టోబర్ 15న తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరం గ్రామంలో జన్మించారు. సామాన్య ముస్లిం కుటుంబంలో జన్మించిన ఆయన భారతదేశ 11వ రాష్ట్రపతిగా, ప్రముఖ క్షిపణి శాస్త్రవేత్తగా, దేశ అభివృద్ధికి అనేక విధాలుగా సేవలందించారు. తిరుచిరాపల్లిలోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో భౌతిక శాస్త్రాన్ని అభ్యసించిన కలాం, చెన్నైలోని మద్రాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌లో పట్టా పొందారు. ఆయన డీఆర్డీఓ, ఇస్రో వంటి దేశీయ రక్షణ, అంతరిక్ష పరిశోధనా సంస్థల్లో కీలక పాత్ర పోషించారు. భారతదేశపు "మిస్సైల్ మ్యాన్"గా పేరుగాంచిన కలాం, బాలిస్టిక్ క్షిపణులు, ప్రయోగ వాహనాల అభివృద్ధిలో విశేష కృషి చేశారు. భారతరత్నతో పాటు అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులను అందుకున్న గొప్ప శాస్త్రవేత్త అని వి.సత్యనారాయణ పేర్కొన్నారు. అంతేకాకుండా, రిసోర్స్ పర్సన్ అట్లూరి సతీష్ ఆధ్వర్యంలో శారదా నివాస్ రచించిన "అనగనగనగా... దేశ దేశాల పిల్లల కథలు" పుస్తకం నుంచి "తెలివి తక్కువ పెద్దమ్మ" అనే నీతి కథను విద్యార్థుల చేత చదివించడం, కథనం, పుస్తక సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. విశ్రాంతిలో భాగంగా విద్యార్థులకు ఇండోర్ గేమ్స్ క్యారమ్స్, చెస్ ఆటలు నేర్పించి ఆడించారు. మొత్తం 11 మంది విద్యార్థులు ఈ శిబిరంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం అంతటా గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు సారథ్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానంతరం పాల్గొన్న విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేశారు. విజ్ఞానాన్ని పెంపొందించేలా గ్రంథాలయాలు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్

- పాటిమీద గ్రామంలో ఉచిత వైద్య శిబిరం
- ఆరోగ్య సేవలందించిన వైజాగ్ వికాస తరంగిణి బృందం




**పాయకరావుపేట, మే 25 (జనస్వరం) :** నక్కపల్లి మండలంలోని పాటిమీద గ్రామంలో వేంపాడు వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఆదివారం మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళాశాసనాలతో ప్రారంభ మైంది. వైజాగ్ వికాస తరంగిణి మహిళా ఆరోగ్య విభాగానికి చెందిన కుసుమ కుమారి, కృష్ణ వేణి, ఉమ, డాక్టర్ మాధవీ లత సహకారంతో ఈ ఆరోగ్య కార్యక్రమం విజయవంతంగా సాగింది. పరీక్షల్లో ఇన్ఫెక్షన్ ఉన్న మహిళలకు ఉచిత మందులు పంపిణీ చేయగా, ఆరోగ్య సమస్యలు ఉన్న కొందరిని విశాఖపట్నంలోని వైద్య కేంద్రాలకు తదుపరి పరీక్షల నిమిత్తం పంపించారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట వికాస తరంగిణి శాఖ సభ్యుడు చిక్కాల శ్రీనివాస్, నక్కపల్లి శాఖకు చెందిన సుభాష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ జగతా శ్రీనివాస్, ధనిశెట్టి తిరుమలేశ్వరావు (బుజ్జి) తదితరులు పాల్గొని తమ సహకారాన్ని అందించారు. మహిళల ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు, నిదానంగా కాని ప్రమాదకరమైన వ్యాధులైన క్యాన్సర్ పై ముందు జాగ్రత్తగా పరీక్షలు నిర్వహించడం ఎంతో సమర్థవంతమని నిర్వాహకులు తెలిపారు. గ్రామస్థుల నుండి మంచి స్పందన లభించిందని వికాస తరంగిణి సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## బుద్ధ విహార్‌లో భక్తిశ్రద్ధలతో బుద్ధ పూజ



**భైంసా, మే 25 (జనస్వరం) :** మండల కేంద్రంలోని బుద్ధ విహార్‌లో ఆదివారం భక్తిశ్రద్ధలతో బుద్ధ పూజ కార్యక్రమం నిర్వహించారు. బుద్ధ విహార్ కమిటీ నేతృత్వంలో నిర్వహించిన ఈ పూజలో విద్యార్థులు, బౌద్ధ భక్తులు పాల్గొన్నారు. బౌద్ధ సంప్రదాయాలకు అనుగుణంగా కొవ్వొత్తులు వెలిగిస్తూ భక్తులు బుద్ధుని స్మరించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ మాత గురువులు, విహార్ కమిటీ సభ్యులు, ప్రాంతీయ బౌద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుద్ధ ధర్మాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం గురించి నాయకులు హితవులు పలికారు. భవిష్యత్తులో మరిన్ని ధార్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు కమిటీ సంకల్పం ప్రకటించింది.

## బొంరాస్‌పేటలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

- నలుగురు వ్యక్తులు పట్టుబాటు
- వాహనదారులకు హెచ్చరికలు



**బొంరాస్‌పేట, మే 23 (జనస్వరం) :** మండల కేంద్రంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఎస్‌ఐ రాహుఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తనిఖీల్లో నలుగురు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ రాహుఫ్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం శాస్త్రీయంగా, చట్టపరంగా అపాయంతో కూడుకున్న చర్య అని, ఇటువంటి చర్యల వల్ల రోడ్డుప్రమాదాలు సంభవించే ప్రమాదం ఎక్కువని తెలిపారు. వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, అతివేగంగా వాహనాలు నడపడం ప్రమాదకరమని స్పష్టంగా తెలిపారు. అలాగే విద్యార్థులకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించడమూ తప్పనిసరేనని ఆయన తెలిపారు. ఈ తనిఖీల్లో ట్రైనింగ్ ఎస్సై మోహన్ కృష్ణ, ఏఎస్‌ఐ రాములు, కానిస్టేబుల్ అశోక్ పాల్గొన్నారు. ప్రజల భద్రత కోసమే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని పోలీసులు తెలియజేశారు.

## ఉచిత వైద్య శిబిరం



**శేరిలింగంపల్లి, మే 25 (జనస్వరం) :** నియోజకవర్గ పరిధిలోని మియాపూర్ డివిజన్‌లోని లక్ష్మీ నగర్ శ్రీ నాగసాయి దేవాలయంలో బీజేపీ ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విజేందర్ సింగ్ ఆధ్వర్యంలో సింధూ హాస్పిటల్ వారు ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. లక్ష్మీ నగర్, ఓంకార నగర్ బస్తీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని రక్త పరీక్షలు, ఇతర ఆరోగ్య పరీక్షలు చేసుకొని, డాక్టర్‌ను సంప్రదించి, వారి సూచన మేరకు హాస్పిటల్‌లో మెరుగైన వైద్యం అతి తక్కువ ఖర్చుతో చేస్తామని వారు తెలిపారు, ముఖ్యంగా నీరుపేదలకు ఈ వైద్య శిబిరం ఎంతగానో తోడ్పాటును ఇచ్చిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాచమల్ల నాగులు గౌడ్, మియాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్, దేవాలయ కమిటీ చైర్మన్ పర్శంది నాగులు, బీజేపీ మాజీ అధ్యక్షులు మాణిక్ రావు, బీజేపీ నాయకులు గణేష్ ముదిరాజ్, రత్న కుమార్, ప్రభాకర్, భాషా, శ్రీనివాస్, రాము, మల్లేష్ ఇతరులు పాల్గొన్నారు.

## భైంసాలో అంబేద్కర్ విగ్రహం వద్ద నేడు రిలే నిరాహార దీక్ష ప్రారంభం

- బుద్ధ విగ్రహ పున:ప్రతిష్టాపనకు డిమాండ్
- అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం



**భైంసా, మే 25 (జనస్వరం) :** ముధోల్ మండలం బోరిగాం గ్రామంలో బుద్ధ విగ్రహ పునఃప్రతిష్టాపనకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుద్ధ అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ ముధోల్ ఆధ్వర్యంలో భైంసా అంబేద్కర్ విగ్రహం వద్ద నేడు (సోమవారం) నుంచి రిలే నిరాహార దీక్ష ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా స్థానిక సీఐ, ఎస్సైలకు ప్రత్యేకంగా అనుమతి కోసం వినతిపత్రం అందజేశారు. బోరిగాం గ్రామంలో ఈ నెల 12న బుద్ధ జయంతి సందర్భంగా దళితులు ప్రభుత్వం భూమిలో బుద్ధ విగ్రహాన్ని ప్రతిష్ఠించగా, అదే స్థలంలో గతంలోనే హనుమాన్ విగ్రహం ఉండటాన్ని నెపంగా చూపుతూ కొందరు దళితులపై రాళ్ల దాడికి పాల్పడ్డారు. ఆ వెంటనే అధికారులు బుద్ధ విగ్రహాన్ని తొలగించిన విషయం తెలిసిందే. ఈ వివాదం అనంతరం మే 25 లోపు బుద్ధ విగ్రహాన్ని తిరిగి ప్రతిష్ఠించాలంటూ ముధోల్ తహసీల్దార్, భైంసా ఆర్డీఓలకు కమిటీ వినతిపత్రాలు సమర్పించినప్పటికీ, ఇప్పటికీ ఎటువంటి స్పందన రాకపోవడంతో నిరసనకు దిగుతున్నట్టు కమిటీ పేర్కొంది. బుద్ధ అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ ముధోల్, వ్యవసాయ కార్మిక సంఘం, భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం, భీమ్ ఆర్మీ, సమతా సైనిక్ దళ్, రాళ్ళ బోరిగాం గ్రామ ప్రజలు, అంబేద్కర్ రి స్టూడెంట్స్, ప్రభుత్వ ఉద్యోగులు ఈ నిరసనలో పాల్గొననున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించే వరకు రిలే నిరాహార దీక్షను కొనసాగిస్తామని, బుద్ధ విగ్రహాన్ని తిరిగి ప్రతిష్ఠించే వరకు తమ ఆందోళన నిలకడగా ఉంటుందని వారు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో మత స్వేచ్ఛకు తూట్లు పొడిచే విధంగా వ్యవహరించొద్దని, అధికారులు సమస్య పరిష్కారానికి రంగంలోకి రావాలని వారు డిమాండ్ చేశారు.

## ఏలూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాలు..



**ఏలూరు, మే 25 (జనస్వరం) :** నగరంలోని అన్ని వర్గాల ప్రజలు యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏలూరు నగరపాలక సంస్థ కమీషనరు ఎ. భానుప్రతాప్ కోరారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏలూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం కార్పోరేషన్ కార్యాలయంలో యోగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు, సచివాలయాల సిబ్బంది యోగాంధ్రా కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన పరిచి వారిపేర్లను యోగాంధ్ర యాప్ లో నమోదు చేయాలని ఇప్పటికే సూచించామన్నారు. ప్రజల్లో యోగాపై అవగాహన కలిగించేందుకు ఈనెల 27న పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## హరికృష్ణపై పోలీసుల దాడిని ఖండిస్తూ బహిరంగ నిరసన

**ఇబ్రహీంపట్నంలో బీసీ సెల్ ఆధ్వర్యంలో ఆందోళన**



**ఇబ్రహీంపట్నం, మే 25 (జనస్వరం) :** పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం తంగెడ గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త ఉప్పతల హరికృష్ణపై పోలీసులు నిర్వహించిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఆదివారం ఇబ్రహీంపట్నం గాంధీ బొమ్మ సెంటర్ వద్ద బీసీ సెల్ ఆధ్వర్యంలో బహిరంగ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సెల్ నాయకులు మాట్లాడుతూ, ప్రజల రక్షణ కోసం ఉన్న పోలీసులు స్వయంగా హింసకు పాల్పడటం రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ పరిస్థితిని గుర్తుచేస్తోందన్నారు. హరికృష్ణపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడమే కాకుండా, ఆ చర్యను న్యాయపరంగా సమర్థించేందుకు నకిలీ కథనాలు సృష్టించడం అత్యంత దురదృష్టకరమన్నారు. ఒక రాజకీయ నాయకుడి కారులో హరికృష్ణను స్టేషన్‌కు తరలించి, అక్కడ దాడికి పాల్పడటం, అనంతరం సీఐ క్వార్టర్స్‌లో దాచడం చట్ట విరుద్ధమని బీసీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు పాల్పడినవారిపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ చర్యలు ఎవరి (అండ)తో జరుగుతున్నాయో బయటపడాలని వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు తీవ్రంగా అపహాస్యానికి గురవుతున్నాయని వ్యాఖ్యానించారు. హరికృష్ణకు న్యాయం జరిగేంతవరకు వైసీపీ పక్కన నిలబడుతుందని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీసీ సెల్ నాయకులతో పాటు మహిళా నేతలు, పార్టీ కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పోలీసులు తమ వైఖరిలో మార్పు తీసుకురావాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## గ్రంథాలయాలు జ్ఞాన సముపార్జనకు కేంద్రాలు





**దెందులూరు, మే 25 (జనస్వరం) :** గ్రంథాలయాలు జ్ఞానసముపార్చనకు కేంద్రాలని, మన ముందు తరాల వారు జీవించిన విధానం, నాగరికత ,సంస్కృతి సంప్రదాయాలు తర్వాత తరాల వారికి చేరేది గ్రంథాలయాల వల్లే ప్రపంచంలోని మేధావులంతా పుస్తక పఠనం ద్వారా గొప్ప ఆలోచనలు పెంపొందించుకుని తమ తమ రంగాల్లో అద్భుతాలు సాధించారని పోతునూరు గ్రంథ పాలకులు గురిందపల్లి రాంబాబు అన్నారు. వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా ఆదివారం విద్యార్థులకు దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన ఎందరో మహానుభావుల జీవిత చరిత్రలను గురించి విద్యార్థులకు విపులంగా వివరించారు. తదుపరి విద్యార్థులచే పుస్తక పఠనం, డ్రాయింగ్స్ తో పాటు చెస్, క్యారం బోర్డ్స్ వంటి ఆటలు ఆడించారు. గ్రంథ పాలకులు ఆధ్వర్యంలో విద్యార్థులకు స్నాక్స్ అందించారు.

## వీరసైనికుల వీరోచిత పోరుకు మద్దతుగా వేదాయపాలెంలో తిరంగయాత్ర



**నెల్లూరు, మే 25 (జనస్వరం) :** కాశ్మీర్‌లోని పహాల్గామ్ వద్ద ఇటీవల తీవ్రవాదులు జరిపిన దాడికి ప్రతిస్పందనగా భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతమైంది. ఈ ఆపరేషన్ లో తీవ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడంలో భారత సైనికులు ప్రదర్శించిన వీరోచిత పోరాటానికి మద్దతుగా దేశవ్యాప్తంగా త్రివర్ణ పతాకాలతో ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో నగరంలోని వేదాయపాలెం సెంటర్ నుండి అయ్యప్పగుడి సెంటర్ వరకు ఆదివారం భారీగా తిరంగా యాత్ర చేపట్టారు. వందే మాతరం, భారత్ మాతాకీ జై, వీరసైనికులకు జై, అమరసైనికులకు జోహార్లు, పాకిస్తాన్ డౌన్ డౌన్ వంటి నినాదాలతో నగర వీధులు మార్మోగాయి. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగరాల సురేష్ మీడియాతో మాట్లాడుతూ, "ఆపరేషన్ సిందూర్ ఒక ట్రయల్ మాత్రమే. పాకిస్తాన్‌కు ఇది ఒక హెచ్చరిక. తీవ్రవాదుల అప్రతిహత చర్యలు ఆగకపోతే మరిన్ని సిందూర్ ఆపరేషన్లు జరగక తప్పదు" అన్నారు. ఈ పోరాటంలో అమరులైన వీర సైనికులకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో వేదాయపాలెం బీజేపీ మండల అధ్యక్షుడు లింగాల రామకృష్ణ, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర రామిరెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.సీ. పెంచలయ్య, రూరల్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ మండల ఈశ్వరయ్య, కార్పొరేటర్లు భీమినేని మురహరి, బూడిద పురుషోత్తం, బద్దెపుడి గిరి, టీడీపీ డివిజన్ అధ్యక్షులు మలేపాటి వెంకటేశ్వర్లు, మల్లిబోయిన వెంకటేశ్వర్లు, గుద్దేటి చెంచెయ్య, ఉప్పు భాస్కర్, బీజేపీ నాయకులు పి.మల్లికార్జున, గుంజి కృష్ణ, టీడీపీ మైనారిటీ నాయకులు జావెద్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాల నడుమ "శాప్" చైర్మన్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు చెప్పిన టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు**

**తిరుపతి, మే 25 (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) చైర్మన్ అనిమిని రవి నాయుడు జన్మదినోత్సవ వేడుకలు తిరుపతిలో ఆదివారం ఆనందోత్సాహాల నడుమ జరిగాయి. ఈ సందర్భంగా తిరుపతి నుంచి కరకంబాడీ వైపు వెళ్లే ప్రధాన రహదారిలో తిమ్మినాయుడు పాలెం ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో జన్మదిన సంబరాల వేదిక ఏర్పాటు చేశారు. విద్యార్థి నాయకుడుగా కొనసాగిన దశనుంచి రవినాయుడుకు ఆత్మీయంగా మెలిగిన స్నేహితులు, ఎస్వీయూలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ అధికారులు, సిబ్బందితో పాటు కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై శాప్ చైర్మన్ కు బొకేలు ఇస్తూ.. శాలువాలు కప్పి సన్మానం చేశారు. రవినాయుడుని పైకి ఎత్తుకుని జై స్టూడెంట్ లీడర్.. జై టీడీపీ.. అంటూ నినాదాలు చేసి సంబరాలు చేశారు. యాదవ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నరసింహ యాదవ్, తిరుపతి మున్సిపల్ డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, దంపూరి భాస్కర్, తెలుగు మహిళా నాయకురాళ్లు, జనసేన పార్టీ నాయకులు, బీజేపీ నాయకులు గుండాల గోపినాథ్, వరప్రసాద్, కిరణ్ రాయల్, పెద్ద సంఖ్యలో విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# "జర్నలిస్టులే సమాజానికి మూల స్తంభాలు"

**మీడియా ఫెడరేషన్ వార్షికోత్సవంలో బీజేపీ నేతలు**



**తిరుపతి, మే 25 (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ తిరుపతి జిల్లా 6వ వార్షికోత్సవం ఆదివారం మంగళం రోడ్‌లోని మెడికల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ భవనంలో వ్యవస్థాపక అధ్యక్షులు ఢిల్లీ బాబు రెడ్డి ఆధ్వర్యంలో కల్లుపల్లి సురేందర్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులతో ముఖ్య అతిధుల వేదికగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు బిజెపి నేతలు నవీన్ కుమార్ రెడ్డి, భానుప్రకాష్ రెడ్డీలు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టుల పాత్ర అభినందనీయమని, ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో మీడియా జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. "బతకలేని వాడు బడిపంతులు" అన్న పాత సామెత పోయి నేడు "బతకలేని వాడు జర్నలిస్టు" అన్న చందంగా మారడం బాధాకరమన్నారు. "కత్తి కన్నా కలం గొప్పదన్నారు" జర్నలిస్టులకు ఎన్ని సమస్యలు ఉన్నా సమాజం పట్ల నిబద్ధతతో తమకున్న అపారమైనటువంటి అనుభవంతో సమాజంలోని రుగ్మతలను, ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను తమ సొంత సమస్యలుగా భావించి పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా "జర్నలిస్టుల తలరాతలు" మారకపోవడం శోచనీయమని పాత్రికేయ రంగంలో పనిచేసే జర్నలిస్టులందరికీ ప్రభుత్వ గుర్తింపు అక్రిడేషన్‌తో పాటు రేషన్ కార్డు, ఇంటి స్థలాలు ఇవ్వాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. తిరుపతి పర్యటనకు గతంలో ఎంతోమంది సీనియర్ ప్రజాప్రతినిధులు దేశవ్యాప్తంగా తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చినప్పుడు ముఖ్యమంత్రులు, మంత్రులు, శాసనసభ్యులు స్థానికంగా ఉన్న పాత్రికేయులను పిలిపించుకొని రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వాటి పరిష్కార మార్గాలను పాత్రికేయుల ద్వారా తెలుసుకొని పార్లమెంటు, అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే వారని కాలానుగుణంగా కొంతమంది పాలకులు స్టార్ హొటల్ లకే పరిమితమై జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరం అని నవీన్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వంచే నియమించబడిన ఏ హొదా కలిగిన వ్యక్తి అయినా జర్నలిస్టులను గౌరవిస్తే సమాజంలో జరిగే వాస్తవాలను తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకు వెళ్లగలిగే సత్తా ఒక్క జర్నలిస్టుకి మాత్రమే ఉంటుందని గుర్తు చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కుల మతాలకు, ప్రాంతాలకు అతీతంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటుందని నవీన్ భరోసా ఇచ్చారు. అతిధులకు యూనియన్ నాయకులు జ్ఞాపికతో సత్కరించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది

**ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి**



**ఏలూరు, మే 25 (జనస్వరం) :** ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరగని కృషిచేస్తున్నట్లు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఆదివారం కూడా ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజల నుండి వినతులు స్వీకరించిన ఆయన వారి సమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. నేనున్నానంటూ వారికి భరోసా కల్పించారు. అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే చంటి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని ఆటంకాలెదురైనా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం నిరంతరాయంగా కృషిచేస్తోందని చెప్పారు. రానున్న కాలంలో మరిన్ని ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ





**కోవూరు, మే 25 (జనస్వరం) :** జనసేన పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో కోవూరు జనసేన కార్యాలయంలో ఆదివారం క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ చప్పిడి శ్రీనివాసులు రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో విశేష స్పందన ఉందని, ఇది పూర్తిగా పవన్ కళ్యాణ్ నాయకత్వం వల్లే సాధ్యమైందని చెప్పారు. అధికారంలో ఉన్నా లేకున్నా జనసేన కార్యకర్తలకు భరోసా కల్పించడమే తమ లక్ష్యమని, అదే పవన్ కళ్యాణ్ ఆలోచన విధానమని తెలిపారు. జనసేన స్థాపించిన నాటినుంచి పార్టీ సభ్యత్వాన్ని క్రియాశీలకంగా నిర్వహిస్తూ, ప్రతి కార్యకర్తకు, వీర మహిళకు ఆరోగ్య రక్షణతో పాటు అనుకోని ప్రమాదాల్లో సహాయానికి బీమా అమలు చేస్తున్నట్లు వివరించారు. క్రియాశీలక సభ్యత్వం కలిగిన వారికి ప్రమాదవశాత్తూ మరణించినట్లయితే రూ.5 లక్షల బీమా, గాయాల పాలైతే రూ.50,000 మెడికల్ ఇన్సూరెన్స్ వర్తిస్తుందని తెలిపారు. ఈ స్కీమ్ వల్ల ఇప్పటికే చాలా మందికి లాభం చేకూరిందని చెప్పారు. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను నమ్మినవారంతా సభ్యత్వం తీసుకోవడం ద్వారా తమకు తాము, తమ కుటుంబానికి భరోసా కల్పించుకోవచ్చని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలోని గ్రామస్థాయి నాయకులకు ఈ సభ్యత్వ కిట్లను అందజేశామని తెలిపారు. అలాగే, గ్రామాలలో ఉన్న జనసైనికులు, వీర మహిళలకు కూడా త్వరలో ఈ కిట్లు అందజేస్తామని పేర్కొన్నారు. ప్రతి జనసైనికుడు సమాజం పట్ల బాధ్యతగా ఉండాలని, ఇతరులకు సహాయం చేస్తూ పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు షేక్ అల్తాఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముల్లా మున్వర్ భాష, జిల్లా సంయుక్త కార్యదర్శి మన్నేపల్లి పవన్ కుమార్, కోవూరు మండల ప్రధాన కార్యదర్శి నాగిశెట్టి రఘు, సంయుక్త కార్యదర్శి పెద్ది తన్మయి, జి. సతీష్ కుమార్, పి. లోకేష్, దిలీప్ కుమార్ తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నెల్లూరు, మే 25 (జనస్వరం) :** జిల్లాలోని సీతారామపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 26 సంవత్సరాల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులందరూ ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులను, ఉపాధ్యాయులను శాలువా, మొమెంటులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు షఫీ అహ్మద్, శ్యాం బాబు, సుధాకర్, పీసీ అల్లూర్ రాజు, జనార్దన్ రాజు, వెంకటరెడ్డి, కృష్ణయ్య, మహబూబ్ మస్తాన్ పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధిలో తమ వంతు కృషి చేస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు. పూర్వ విద్యార్థులందరూ ఐక్యంగా ఉండి మిత్రులకు తోడ్పడు అందించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేడం వెంకటేశ్వర్లు, సాదు చిరంజీవి, రాపూరి సుబ్బారావు, పిడుగు రమేష్, కడుగు నారాయణ, కడుగు కేశవరావు, అల్లిక వెంకటేశ్వర్లు, మోహన్ కృష్ణ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గంగమ్మ తల్లి ఆలయ సంప్రోక్షణ మహోత్సవం



**పులివెందుల, మే 25 (జనస్వరం) :** నియోజకవర్గంలోని లింగాల మండలం కోమన్నూతల గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లి ఆలయ సంప్రోక్షణ మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రాచీన కాలం నాటి ఈ అలయాన్ని ఇటీవల పునరుద్ధరించారు. ఇక్కడ వెలసిన పాలేటి గంగమ్మ దేవతతో పాటు లక్ష్మి వెంకటరమణ స్వామి వారు భక్తుల నీరజనాలు అందుకుంటు న్నారు. ఈ ఆలయాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి, బీజేపీ నాయకుడు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నూర్ బాషా, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,నాగరాజు, రమణ, తదితరులు పాల్గొని గంగమ్మ తల్లి ఆశీస్సులు పొందారు. అనంతరం అతి పురాతనమైన శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ చింతల వెంకట రమణ స్వామి వారిని కూడా వారు దర్శించుకున్నారు.

## ఏరువాక సాగారో అన్నో చిన్నన్న..

**- దుక్కులకు ఉపక్రమించిన రైతన్న.. అనుకూలించిన వాతావరణం**



**పులివెందుల, మే 25 (జనస్వరం) :** ప్రకృతి కరుణించింది.. తొలకరి పలుకరించింది.. చినుకు రాలి ంది.. అన్నదాత కంట కునుకు పట్టింది.. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రైతన్నకు ఏరువాక సేద్యాల సమయం రానే వచ్చింది.. రుతుపవనాల ప్రభావం కూడా ఆశాజనకంగా ఉండడంతో రైతులు వేసవి దుక్కుల వైపు దృష్టి సారించారు. ఈ క్రమంలో రైతన్నలు దుక్కులకు ఉపక్రమిం చారు. ఇలాంటి సందర్భం వచ్చేసరికి "ఏరువాక సాగారో అన్నో చిన్నన్న.. నీ కష్టమంతా తీరునులో అన్నో రైతన్న" అన్న పాట గుర్తుకు వస్తోంది.

**వేసవి దుక్కులు - బహుళ ప్రయోజనాలు :**

వేసవి దుక్కులు రైతులకు బహుళ ప్రయోజనాలు కలిగిస్తాయి. ఏడాది పొడవునా సాగు చేసుకునే పంటలకు ఈ దుక్కులు ఎంతో దోహదపడతాయి. ఈ వేసవి దుక్కుల ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.. వర్షపు నీరు ఇంకేలా చేస్తుంది. దుక్కులు దున్నడం ద్వారా నేలలో తేమ నిల్వ శాతం పెరుగుతుంది. వర్షపు నీరు నేలలోకి బాగా ఇంకేలా చేస్తుంది. వేసవి దుక్కులు దున్నడం ద్వారా నేల గుల్లబారి విత్తనం నాటేందుకు అనుకూలంగా మారుతుంది. వేసవి దుక్కులు దున్నడం ద్వారా భూగర్భ జలాల మట్టం పెరుగుతుంది. వేసవి దుక్కులు దున్నడానికి ముందు, పశువుల మందను పొలంలోంచి తొలగించాలి. అలాగే, పశువుల పెంటపోగు, కంపోస్ట్ ఎరువులు, చెరువులోని పూడిక మట్టిని వేయడం ద్వారా నేల సారవంతతను పెంచవచ్చు. వేసవి దుక్కులు దున్నడం ద్వారా రైతులు తమ పంట దిగుబడిని పెంచుకోవచ్చు. వ్యవసాయ రంగంలో ఈ ఏడాది కూడా సర్వం ఎదురొడ్డి అడుగిడుగుతున్న అన్నదాతకు ప్రకృతి సహకరించాలని, సకాలంలో వర్షాలు కురవాలని, అన్ని విధాల గట్టెక్కాలని ఆశిద్దాం.. ఆకాంక్షిద్దాం..

## అంధ విద్యార్థికి ఆర్థిక సాయం



**పులివెందుల, మే 25 (జనస్వరం) :** పట్టణానికి చెందిన వల్లెపు రోజా అనే అంధ విద్యార్థికి మానవతా సభ్యులు ఆదివారం రూ.21 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. స్థానిక చిన్నన్నరూముల రోడ్డులో ఉన్న పెన్షనర్ల కమ్యూనిటీ భవనంలో మానవతసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నెలవారి సమావేశంలో కార్యవర్గసభ్యులు సమావేశమై, భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాల గురించి వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం రోటరీపురానికి చెందిన వల్లెపురోజా అనే అంధ విద్యార్థి బిఈడి చదువు కోసం మానవతాసంస్థ సభ్యులు సంయుక్తంగా రూ.21వేలు సంస్థ కార్యవర్గసభ్యుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. తల్లిదండ్రులు లేని అనాథ అంధ విద్యార్థి ఉన్నత విద్య కోసం ఆర్థిక సాయం అందించిన మానవతా సంస్థ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మానవతాసంస్థ చైర్మన్ డివి కొండా రెడ్డి, కార్యదర్శి కె.గంగిరెడ్డి, కోశాధికారి బండి హరిశ్చంద్రారెడ్డి, రీజనల్ కన్వీనర్ వార్త చంద్రశేఖర్ రెడ్డి, వికలాంగుల సంఘం రఘునాథరెడ్డి, కార్యవర్గ సభ్యులు కృష్ణారెడ్డి, లింగాల చంద్రశేఖర్ రెడ్డి, శిరిగిరెడ్డి విశ్వనాథరెడ్డి, బండిశివరామిరెడ్డి, అంగడి నాగేంద్ర, కృష్ణమూర్తి, సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, శంభురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## "మన్ కీ బాత్"లో ప్రజల సలహాలకు విలువ

**బీజేపీ జిల్లా కార్యదర్శి గుండాల గోపి**

**తిరుపతి, మే 25 (జనస్వరం) :** ప్రధానమంత్రి మనస్సులోని భావాలను తెలిపే "మన్ కి బాత్" కార్యక్రమంలో దేశ ప్రజల మనోభావాలు, సలహాలకు ప్రాధాన్యం ఉంటోందని బిజెపి సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి గుండాల గోపీనాథ్ రెడ్డి అన్నారు. తిరుపతి వాసులు, బీజేపీ నాయకులు ఆదివారం ప్రసారమైన "మన్ కి బాత్" కార్యక్రమాన్ని టీవీ ల్లో ఆసక్తిగా తిలకించారు. ఇందులో బీజేపీ గంగమ్మగుడి శక్తి కేంద్రం ద్వారా మన్ కీ బాత్ కార్యక్రమాన్ని తిలకించేందుకు ఏర్పాట్లు చేశారు. మన్ కీ బాత్ కార్యక్రమం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ మండల అధ్యక్షుడు దీపక్ యాదవ్, బీజేపీ తూర్పు మండల ఉపాధ్యక్షుడు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, బీజేపీ 83వ బూత్ అధ్యక్షులు గురుప్రసాద్, నాయకులు రాజశేఖర్ రెడ్డి, చంగల్ రాయులు, వాసు, విగ్రహాల కళ్యాణి, మురళి, తొండమనాటి దీపక్ రెడ్డి, తదితరులు మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు.